## చట్టం సాహితీ లోకం

95814 19999

### మతం మానవత్వం కావాలి




ప్రతి మనిషిలోనూ
మానవత్వం ఉండాలి

మతం ఏదైనా మానవతా విలువలతో ఉండాలి

మానవతా విలువలు
లేని మతం నా దృష్టిలో
అసలు మతమే కాదు

మతం మనసుకు సంబంధించినది మాత్రమే

మానవత్వం అనేది
ప్రేమ జాలి కలిగి ఉంటుంది

నీతి నిజాయితీలు
ప్రతి మతంలో ఉండాలి

ప్రతి మనిషిలోనూ ఉండాలి
అది అసలైన మతం

మతం అనే పిచ్చి
మనిషిలో ఉండకూడదు

తోటి మనిషిని ప్రేమించడమే
మతం అభిమతం కావాలి

మానవసేవే మాధవ సేవ
అన్నారు ఆనాటి పెద్దలు

మతాన్ని మనసులో ఉంచుకో
మానవత్వంతో నీవు ఉండు

ప్రతి మనిషి ప్రేమ తత్వం
కలిగి ఉండుట నేర్చుకోవాలి

తోటి వాటిని ప్రేమించాలి ఆపదలో ఉంటే ఆదుకోవాలి

అదే అసలైన మానవత్వం

రచన సొపాటి ప్రభాకర్
తెలుగు తేజం సాహితీరత్న
కళా రకాల వారి నంది అవార్డ్ గ్రహీత
చరవాణి 81 84 97 44 60

## చట్టం సాహితీ లోకం

95814 19999




### త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే

పేమతత్వమే జీవనతత్వమని
అసూయ ద్వేషాలు మానవాళి వినాశనానికి హేతువులని
వసుధైకాన ప్రజలంతా పరమేశ్వర స్వరూపులేనని
కరుణ, ప్రేమానురాగాలతో జీవించమన్న
కరుణామయుడైన ఏసుక్రీస్తు ప్రాణత్యాగం చేసిన
అతిపవిత్రమైన రోజు గుడ్ ఫ్రైడే.
శత్రువులపట్ల క్షమ భూదేవి అంత ఓర్పు
ఆకాశమంత విశాలధృక్పధం కలిగి
శరీరం బుద్బుధమని
ప్రేమానురగలతో
ఏదైనా సాధించవచ్చని
ప్రజలకొరకై
శిలువనెక్కి తృణప్రాయంగా
శరీరత్యాగాన్ని చేసిన దైవదూత,
త్యాగమూర్తికి
గుడ్ ఫ్రైడే రోజున
నే సమర్పిస్తున్న
అక్షరకుసుమాలు...!!

కవిమిత్ర, సాహిత్యరత్న
ఆచార్య అయ్యలసోమయాజుల ప్రసాద్
( పుష్యమి)
విశాఖపట్నం.




## చట్టం సాహితీ లోకం

95814 19999


**అంశం :చిత్ర కవిత**

### ప్రేమ కావ్యం



కారుచీకట్ల సురలు పానముజేసి
హొయలొలికిస్తూ ఏతెంచే ప్రభాకరుని దివ్య ఉషలా,,,,,
పసుపు వన్నెల మిళమిళల సరాగాల సరసి,,,,,
సుతిమెత్తని పాదాల కింద తెల్లని మల్లియలు,,,,,
ఏడ నలిగిపోతాయోనని క్రీకంట వీక్షిస్తూ,,,,,
ఏటి గట్టున నర్తనమాడుతూ నడయాడే,,,,,
నవవధువులా సొగసు పూవుల సుకుమారీ,,,,,
నల్లని కురుల లతలలో మల్లియలు తురుముకుని,,,,,,
ప్రకృతి ప్రశాంతతకు భంగము కలుగకుండా,,,,,
సూరీడు లేత కిరణాలలో అవని పులకరించిపోతున్న వేళ
కుర్రకారు మతులుపోయేలా మృదుమార్దవ సౌందర్యం ఉట్టిపడుతూ
ఎరుపు పసుపు మిశ్రమంలో దారిపొడవునా మలయమారుతాలు,,,,,
స్వేతనాగులా నీ సున్నిత పయనం పారే ఏరులో పడవ ప్రయాణంలా,,,,,
జీవం ఉట్టిపడే ప్రకృతి అందాలకు సవాల్ విసురుతూ
నీ ఎదురుగా యువకుడొకడు తదేకంగా వీక్షిస్తూ
నీ వీక్షణ కోసం నిరీక్షణలో కోవెల హృదయం
కళా నిలయం ఓ అవనీ జనకుడు,,,,,
కుసుమ కోమలంగా నీ అడుగుల రవళుల పదనిసలు
ప్రియుని హృదయం తీయని బాధ పాడే సన్నని రాగంలా
మరులుగొన్న ప్రేమికుల సామ్రాజ్యం
రాధామాధవుల బృందావనంలో మురళీరవం,
భువిపై ప్రేమతత్వం, అమృతత్వం,,,,,,,

అపరాజిత్
సూర్యాపేట



## చట్టం సాహితీ లోకం

95814 19999

### విచ్ఛిన్నం



వర్షం వల్ల వచ్చిన చీమల్ని
చేపలు తినడం సహజం
అదే నీళ్ళు ఆవిరైపోయాక
చచ్చిపోయిన చేపల్ని తిరిగి
చీమలు ఆహారంగా స్వీకరిస్తాయి
భూమి గుండ్రంగా ఉండడమనేది
ఎంత నిజమో ఇదీ అంతే నిజం
మనిషి అనే ప్రతి ఒక్కరికీ
తప్పక అవకాశం వస్తుంది
కాస్త సమయం కోసం
వేచి చూడాలి తప్పదు!
బలహీనుణ్ణి బలవంతుడు
స్వార్ధం కోసం తన శక్తి సామర్ధ్యంతో
విచ్ఛిన్నం చేయడమనేది
ఇక్కడ అలవాటుగా మారిపోయింది
లోకం తీరు ఇలాగే ఉంది
ఏదైతే అనుబంధాన్ని పంచుతుందో
దయాగుణ పరిధిని పెంచుతుందో
ఏదైతే ఈ సమాజంలో
మనిషి యొక్క అనుబంధాన్ని
అనుభవంలోకి తెస్తుందో
ఏ కార్యమైతే పది మందికి
లబ్ధి చేకూరుస్తుందో
అదే మనిషి స్వభావాన్ని
చిత్తశుద్ధితో మనిషి యొక్క
అస్థిత్వ స్థాయిని పెంచుతుంది.


రచన : కె.మురళీమోహన్ రాజు
నెల్లూరు.
చరవాణి : 9866179385

## చట్టం సాహితీ లోకం

95814 19999

**అంశం: చిత్ర కవిత**

### ఎదురు చూపులు



నీ క్రీగంట చూపులు నాలో
మదనోత్సవాన్ని ప్రేరేపిస్తోంది
పూల రేకుల వంటి నీ పాద ముద్రలు
నా హృదయపు కవాటాన్ని కంపింప జేస్తున్నది...
ఒక్క సారైనా నా కనుపాప వైపు
నీ చూపు సాగించు...
నా ఆరాధ్య దేవతవు నీవు
నీ ప్రేమ కోసం నిత్యం పరితపిస్తున్నాను..
ఈ మలయ సమీరంలో
నీ మృదువైన కర స్పర్శ కోసం
నేను వేచి చూస్తున్నాను
నా హృదయపు కోవెలలో నీవే నా దేవతవు...
నీ ప్రేమ కోసం తపించే ప్రేమ పూజారిని నేను
నీ రూపం ఎప్పటికీ పదిలమే...
ప్రియతమా... నన్ను నీ ప్రేమ నదిలో తరింపజేసి...
నీ ప్రేమ దాసుడిని కరుణించు దేవీ...

కొత్తపల్లి కృష్ణారావు
ఫార్మసీ ఆఫీసర్
ఖమ్మం
8897467671

## చట్టం సాహితీ లోకం

95814 19999

### అలనాటిఅమరపురి నేటి మన అమరావతి నేటి నవ్యాంధ్రకు చంద్రుని కానుక



అ లనాటి అమరపురి పంచారామాలలో మొదటిది
ఆ ది దేవుని నిలయం సురుల సంగమ క్షేత్రం
ఇ లలో లేదుకదా ధరణి కోటకు సాటి
ఈ సుని ఆత్మలింగం తొలి ముక్క పడిన చోటు
ఉ ర్వి జనులకు ఉద్గతి ని కల్పించిన ధరణి

ఊ సులెన్నో చెప్పే రేరాజు పాపపరిహారం చేసిన భూమి
ఎ న్ని జన్మలపుణ్యఫలమో బుద్ధదేవునిసృసించిననేల
ఏ ళ్ళకు పూర్వమే వేదవేదాంగాలను సృశించినభూమి.
ఐ నా,నాటి శాతవాహనచక్రవర్తి గౌతమీ పుత్ర శాతకర్ణి
ఒ ప్పించి, రప్పించిన ఆచార్య నాగార్జునుడు, అల

ఓ ల, లాడుతున్న బౌద్ధ భిక్షకులకు మొదటి సారిగా
ఔ రా అనిపించులాగున విశ్వవిద్యాలయ స్థాపన
అం దులో జగతి నలుమూలల నుండి జ్ఞానభిక్ష ను
అంతః కరణ శుద్ధితో స్వీకరించిన వారు ఎందరో,
అందుండి సకల శాస్త్రములను బోధించిన సద్గురు

జ్ఞానభూమి అమరావతి, అల నాటి అమరపురి.
తధాగతుని ధాతువులను భరిణి లో నుంచి
బౌద్ధ చైత్యాలను నిర్మించి అందు శిల్పాలలోనే
బుద్ధ దేవుని జాతక కథలు చూపిన చోటుఅమరావతి.
విశ్వ గురువు దలై లామా సైతం ప్రణమిల్లిన
విశ్వనగరి మన అమరపురి, ఎందరికో సకల
సంపదలు ఒసగిన ధరణి కోట, పెట్టని కోట.
శివకేశవుల సన్నిధి -ఎందరికో పెన్నిధి
ముక్తినీ, భుక్తినీ వొసగిఅన్ని మతాలను
సమాదారించి న శక్తి భూమి అమరావతి,

వే ల ఏళ్ల కు ముందే నవ నాగరికత కు
నాంధి పలికిన సుర రాజధాని అమరపురి.
నేటినవ్యాంధ్రకు రాజధాని తెలుగు జనులసాకారం
దశ వసంతాల గండముల నెన్నో అధికమించిన దినం
అలుపెరుగని రైతుల పోరాట ఫలితమిది

నవశకానికి నాందిపలికి పరుగులు పెడుతున్న పుడమి
త్రిమూర్తులకలయికతోత్రికాలదర్శినిగావెలుగొందు జనని.
సకలజనుల అభివృద్ధికి సంకేతిని, ఆంధ్రులకు
ఆదిదేవుడిచ్చినఅపురూపకానుకఅమరావతి.
అలసిసొలసినమనసుకు అమృత వర్షిణి అమరావతి.


పార్లమెంట్ మెంటులోఅమరావతి కి చట్టబద్ధత
లభించిన శుభ తరుణాన కూటమి ప్రభుత్వానికి,
ఆంధ్రప్రదేశ్ సకల జనులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు

మీ డాక్టర్ కవికోకిల కొరారి వెంకటరత్నం.
కవి.
విశ్రాంత ఉపాధ్యాయులు.
వి. కోట. చిత్తూరు జిల్లా.
9000169823

## చట్టం సాహితీ లోకం

95814 19999

### స్నేహము-ద్రోహము




మనిషికి ఒకటే జన్మము
మరువ కెపుడూ ధర్మము
ఎన్నెన్నో జన్మల ఫలితము
తులనాడి ఎదిగితే కర్మము!

సర్వం నాదనుట మరువము
నలుగురిలో నిప్పులా నిలువుము
వెన్నంటి ఉండుటే స్నేహము
వెన్నుపోటు ఐతేనే ద్రోహము!

మనిషిజన్మ ఎంతో మధురము
మంచి మనసుతోటి గెలువుము
సాధక బాధలు సహజము
సాన్నిహిత్యం తోటి కదులుము!

ద్వేష మన్నది నీలో కర్మము
విలువలతో గడిపితే జీవితము
ప్రేమతో ప్రతిది సాధింపుము
కొలువై ఉండును సర్వస్వము!

స్నేహములో ద్రోహము పాపము
చెడు తలంపునే విడువుము
మానవత్వమే నీకు పదిలము
మనిషి జన్మకు అది మకుటము!

డా.ప్రసాదు యంవివి(సాదు)
కల్లూరు,
ఖమ్మం జిల్లా.

## చట్టం సాహితీ లోకం

95814 19999

### సమ్మె - సమాజం



న్యాయమైన వేతనం కోసం, చక్కటి బ్రతుకు కోసం చేసే ధర్మ పోరాటమే సమ్మె!
శ్రమజీవుల గొంతుక వినిపించే ఆయుధం పేరే సమ్మె!
అన్యాయం జరిగినప్పుడు పుట్టే నిరసన జ్వాలే సమ్మె.
పాలకుల మొద్దు నిద్రను లేపే ఒకే ఒక్క ఆయుధం సమ్మె.

పని ?చక్రం ఆగితేనే కదా తెలుస్తుంది శ్రమ విలువ.
చెమట చుక్క ఆవిరైతే ఆగిపోతుంది దేశపు నడక.
కూలీ నుండి మేధావి వరకు ఏకమైతేనే విజయం సిద్ధిస్తుంది.
ఐక్యమత్యమే సమ్మెకు అసలైన బలం, ప్రాణం.

సమ్మె వల్ల సమాజం కొంత స్తంభించిపోవచ్చు,
కానీ మార్పు కోరుకునే సమాజం దీనిని భరించక తప్పదు.
సమ్మె అంటే కేవలం విధులను ఆపడం కాదు,
ఆత్మగౌరవాన్ని కాపాడుకునే గొప్ప ప్రయత్నం.

సంభాషణలు విఫలమైన చోట సమ్మె మొదలవుతుంది,
కార్మికుని కడుపు మండితేనే ఉద్యమం ఉవ్వెత్తున లేస్తుంది.
యాజమాన్యం మెడలు వంచి న్యాయం సాధించాలి,
సమాజ శ్రేయస్సు కోసమే ఈ పోరాటం సాగాలి, సాగించాలి
హింస లేని పోరాటమే సమ్మెకు అసలైన అందాన్ని తెస్తుంది .
చర్చల ద్వారా సమస్య పరిష్కారమవ్వడమే అంతిమ లక్ష్యం.
శ్రమకు తగిన ప్రతిఫలం దక్కిన నాడే సమ్మె విరమణ,
నవ సమాజ నిర్మాణంలో శ్రమజీవే అసలైన కిరణం!


తెలికిచెర్ల రాజ కృష్ణ కామేశ్వర రావు
రిటైర్డ్ సాఫ్ట్వేర్ ఇంజనీర్,
భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ,
ఇస్రో, షార్, శ్రీహరికోట
సూళ్లూరుపేట / తిరుపతి జిల్లా



## చట్టం సాహితీ లోకం

95814 19999

### రాత - గీత.



రాసేది ఒకడు.
రాయించుకునేది
మరొకడు.
అతడు విధాత.
ఇతని నుదుటి రాత.

తుడప లేడు రాసినవాడూ.
తుడుచుకోలేడు రాయించు
కున్నోడు.
వస్తుంది ఈ రాత పుట్టుకతో.
వుంటుంది మనిషితో కడకంటా.

ఇక్కడే వున్నది చిన్న తిరకాసు.
ప్రతి ప్రయత్న లోపం వ్యతిరేక
ఫలితం ఇస్తుంది కొందరికి.
సోమరిపోతులు వేసేస్తారు నింద
బ్రహ్మ రాసిన నుదిటి రాత మీద.

మరోరకం మెట్ట వేదాంతం.
అలా రాసి వున్నది.ఇలా జరిగింది.
ఈ కోవలోని వారు చస్తే చేసే పని మంచి చెడ్డలు ఆలోచిస్తే ఒట్టు.

లోతుగా ఆలోచిస్తే కార్యసాధకుల తలరాత
ధాత ప్రత్యేకించి రాస్తాడా? లేదే!
ఆ గీతాచార్యుడే చెప్పాడు నియమ
నిష్ఠలతో కర్మ నాచరించు.
ఫలితం నేను ప్రసాదిస్తాను.

అంటే నలువ నుదిటి రాతను అడ్డం పెట్టుకొని సోమరివి కావద్దు అన్నది బోధ.

Basara

